ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-09-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

2. హైదరాబాద్ లో కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

3. ఇందిరమ్మ టవర్స్ LIG ఇళ్ల లబ్ధిదారులకు ఈ వారంలోనే కేటాయింపు పత్రాలు అందజేస్తామని రాష్ట్ర హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ తెలిపారు.

4. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి ఓ మోస్తరు వర్షలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**వినాయక చవితి- లీడ్**

వినాయక చవితి పర్వదినాన్ని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. నవరాత్రుల వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో 69 అడుగుల ఎత్తులో కొలువుదీరిన 'పంచముఖ సంకటహర మహాగణపతి 'కి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు తొలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... గణేశ్ ఉత్సవాలు మహారాష్ట్రలో ప్రారంభమైనప్పటికీ , ఖైరతాబాద్ గణేశుడి విగ్రహానికి దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. 72 ఏళ్లుగా ఇక్కడ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించడం విశేషమన్నారు. ప్రజలంతా గణపతి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని

గవర్నర్ ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు ప్రజల జీవితాల్లోని విఘ్నాలన్నింటినీ తొలగించి , రాష్ట్రంతో పాటు దేశమంతటా శాంతి, సమృద్ధి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. ఖైరతాబాద్ బడా గణేశుడి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తుండటంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

డెస్క్

**సీఎం-గణేశ్**

గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి గణనాథుడి కృపతో ప్రతిఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి, ప్రజలంతా సంతోషం , ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని , హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

HYD -PTC

**హైదరాబాద్ వర్షాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష**

హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ , హైడ్రా, వాటర్ వర్క్స్ , విద్యుత్, పోలీసు శాఖలతో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ క్యాచ్‌మెంట్ ప్రాంతాలతో పాటు మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు . గణేష్ ఉత్సవాల

నేపథ్యంలో మండపాలు, నిమజ్జన మార్గాల్లో పూడికను వెంటనే తొలగించాలని , మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

**వినాయక-సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు , భీమేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితి నవరాత్రి వేడుకలను వేద పండితులు ఘనంగా ప్రారంభించారు. సిద్ధి బుద్ధి వినాయక ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని ప్రభుత్వ విప్ , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పీటీసీ, సిరిసిల్ల

**నిర్మల్-వినాయక**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించేందుకు ప్రత్యేక అలంకరణలతో వేదికలను సిద్ధం చేస్తున్నారు. విగ్రహాలను ఆయా ప్రాంతాలకు తరలించి ప్రతిష్టాపన చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కలెక్టర్ భవేష్ మిశ్రా , ఎస్పీ జానకి షర్మిల జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

**పిటిసి, నిర్మల్**

**ఆసిఫాబాద్-గణపతి**

ఆసిఫాబాద్ జిల్లాలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి . వినాయక మండపాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్ , కాగజ్ నగర్ పట్టణంలో కాలుష్య నియంత్ర మండలితోపాటు, వాసవి క్లబ్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

ఉచిత వినాయకుల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. మట్టి వినాయకులు మాత్రమే ఉపయోగించాలని దీంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

పిటిసి, ఆసిఫాబాద్

**ఖమ్మం-వినాయక**

ఖమ్మంలోని విజయ గణపతి దేవస్థానం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం విజయ గణపతి ఆలయంలో సుమారు 15 వందల మంది భక్తులు గణేష్ మాలను ధరించారు.

**PTC, KMM**

**మహబూబాబాద్-చవితి**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాలు , గ్రామాల్లో వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు గణనాథుడికి పూజలు నిర్వహించి, ఉండ్రాళ్లు, కుడుములు తదితర నైవేద్యాలను సమర్పించారు. పలుచోట్ల ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**పీటీసీ, మహబూబాబాద్**

**సంగారెడ్డి-గణపతి**

వినాయక చతుర్థి పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని ప్రముఖ, పురాతనమైన రేజింతల్ సిద్ధి వినాయక, రుద్రారం గణేష్ గడ్డ ఆలయాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లలో వేచి ఉన్నారు. సాయంత్రం నిర్వహించే గణేష్ ఉత్సవాలకు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను పూజిస్తున్నారు.

పిటిసి, సంగారెడ్డి

**జనగామ-చవితి**

జనగామ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ వినాయక ప్రతిమలను మండపాల వద్దకు భక్తులు చేరవేస్తున్నారు. పండగ సందర్భంగా పూలకు , పండ్లకు రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు. జనగామ, స్టేషన్ ఘనపూర్ , పాలకుర్తి, శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియం శ్రీహరి మామిడాల యశస్విని రెడ్డి ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

పిటిసి, జనగామ

**ఇందిరమ్మ టవర్స్**

హైదరాబాద్ నగరంలో నిర్మించే ఇందిరమ్మ టవర్స్ ఎల్.ఐ.జి గృహాల లక్కీ డ్రాలో ఎంపికైన అర్హులైన లబ్ధిదారులకు ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు జారీ చేస్తామని తెలంగాణ హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఇప్పటికే 6 వేల 660 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని , మిగిలిన అర్హుల పరిశీలనను కూడా ఈ వారంలోనే పూర్తి చేస్తామని చెప్పారు. గృహాల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని, లబ్ధిదారులు బ్రోకర్లు, మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని హెచ్చరించారు. మొదటి విడత నగదును కేటాయింపు పత్రంలో పేర్కొనే అధికారిక బ్యాంకు ఖాతాలోనే జమ చేయాలని సూచించారు.

డెస్క్

**హుస్నాబాద్ మంత్రి పొన్నం**

హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ దేవేందర్ చైనాలోని యున్నాన్ మిన్జు విశ్వవిద్యాలయంలో 2025–26 సంవత్సరానికి ఉత్తమ విద్యా బోధకుడిగా ఎంపిక కావడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యా , పరిశోధనా రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ హుస్నాబాద్ పేరును నిలబెట్టిన డాక్టర్ దేవేందర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

డెస్క్

**కరీంనగర్ సీపీ**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు , నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కమిషనరేట్ కార్యాలయంలో నిన్న రాత్రి నిర్వహించిన ఆగస్టు నెల నెలవారీ నేర సమీక్ష సమావేశంలో నేర నియంత్రణ , దర్యాప్తు, పెండింగ్ కేసులు , కోర్టు కేసులు , సైబర్ నేరాలు, మహిళలు–చిన్నారుల భద్రత , డ్రగ్స్ ట్రాఫిక్ తదితర అంశాలపై సమీక్షించారు. మండపాల వద్ద నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అత్యవసర ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని , వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని సీపీ సూచించారు.

పిటిసి, కరీంనగర్

**కరీంనగర్ - మట్టి గణపతులు**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా కరీంనగర్ పట్టణంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నగర డిప్యూటీ మేయర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు డివిజన్ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు.

పిటిసి, కరీంనగర్

**వర్షం**

హైదరాబాద్ నగరం సహా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నిన్న రాత్రి నుంచి ఈ ఉదయం వరకు కురిసిన వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. లోతట్టు ప్రాంతాలు , రోడ్లపై నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడ భారీ నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ , కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.

డెస్క్

**సిరిసిల్ల వర్షం**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా ముసురు వర్షం కురుస్తోంది. అత్యధికంగా ఇల్లంతకుంటలో 32.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టులో ఉదయం వరకు నీటి మట్టం 21.56 టీఎంసీలకు చేరిందని ప్రాజెక్ట్ అధికారులు తెలియజేశారు. ప్రా జెక్టులోకి వరదకాల్వ మీదుగా 170 క్యూసెక్కుల మేర నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**సిరిసిల్ల - సీఎం పర్యటన**

ఈనెలాఖరున రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్ చార్జి కె.కె. మహేందర్ రెడ్డి తెలియజేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల